క్లుప్తంగా



చెత్తతో దుర్గంధం..!

డోర్నకల్: నిత్యం రద్దీగా ఉండే జెడ్పీహెచ్ఎస్, నిర్మలా స్కూల్ మార్గంలో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమీప ఇళ్ల ప్రజలు రోడ్డు పక్కన నిర్లక్ష్యంగా కొబ్బరి బోండాలు, చెత్త పడేయడం, పారిశుద్ధ్య సిబ్బంది తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు :
నరేష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్
ఫోన్‌నంబర్ : 93901 21800

ఎంపీ, ఎమ్మెల్యేకు వినతి



మహబూబాబాద్ రూరల్: హోంగార్డులను పర్మనెంట్ చేసే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ హోంగార్డులు ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు.

జారిపడిన జాతీయ జెండా



డోర్నకల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన క్షణాల్లోనే జెండా జారి కింద పడింది. మండల ప్రత్యేక అధికారి జెండాను ఆవిష్కరించి తాడును అటెండర్‌కు అందించి వందనం చేస్తున్న క్రమంలో కిందపడింది. పక్కనే ఉన్న ఎంపీడీఓ శ్రీనివాసనాయక్ జెండాను తీసుకుని తాడు లాగి జెండాను పైన అమర్చాడు.

కుట్టు మిషన్ అందజేత

కొత్తగూడ: మండలంలోని వేలుబెల్లి గ్రామానికి చెందిన రాసాల సంపత్(45) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ పెద్దను కోల్పోయిన సంపత్ కుమార్తె హారికకు గురువారం జిల్లా సైనిక అసోసియేషన్ సభ్యులు కుట్టు మిషన్‌ను అందించారు. అలాగే బీజేపీ నాయకుడు వాసం సారయ్య, 25కేజీల బియ్యం, యాదవ సంఘం నాయకులు 50కేజీల బియ్యం అందజేశారు.

రేపు జిల్లా బంద్

మహబూబాబాద్ అర్బన్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ.. ఈనెల 17న మానుకోట జిల్లా బంద్ ప్రకటిస్తున్నట్లు హిందూ ఐక్యవేదిక సమాజ్ సభ్యులు దార ఇందుభారతి గురువారం పిలుపునిచ్చారు.

విద్యార్థుల అభ్యున్నతికి కృషి



మహబూబాబాద్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేసే అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నానని గూడూరు మండలంలోని తాళ్లపాటి తండా గ్రామానికి చెందిన వ్యాపారవేత్త ధారావత్ శ్రీనివాస్ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని కొమ్ముగూడెం ఎంపీపీఎస్ విద్యార్థులకు గురువారం శ్రీనివాస్ టీషర్టులు, టై, బెల్టులు పంపిణీ చేశాడు. కార్యక్రమంలో హెచ్ఎం శివలక్ష్మి, కార్యదర్శి కృష్ణవేణి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన



డోర్నకల్: తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు చిలుకోడు మోడల్ స్కూల్‌లో గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. 11ఏళ్ల నుంచి బదిలీలు లేవని, సకాలంలో వేతనాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణభాను, ఉపాధ్యాయులు జ్యోతి, సాత్విక్, భాస్కర్, గ్లోరీ పాల్గొన్నారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

జిల్లా వ్యాప్తంగా గురువారం 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్

డోర్నకల్: భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


మరిపెడ: పీఏసీఎస్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్


మహబూబాబాద్ రూరల్: జెండా వందనం చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి, తదితరులు


మహబూబాబాద్ రూరల్: జెండా వందనం చేస్తున్న ఆర్డీఓ అలివేలు



కొత్తగూడ: జెండా ఆవిష్కరణ చేస్తున్న తహసీల్దార్ రమాదేవి


గూడూరు: మండల పరిషత్ కార్యాలయంలో..


కురవి: ఎంపీడీఓ కార్యాలయంలో..


బయ్యారం: తహసీల్దార్ కార్యాలయంలో..


తొర్రూరు: జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి సరిత


కేసముద్రం: వివేకవర్ధిని హైస్కూల్‌లో విద్యార్థుల విన్యాసాలు


మహబూబాబాద్ అర్బన్: జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర రావు


మహబూబాబాద్ అర్బన్: జెడ్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీ సీఈఓ నర్మద


గార్ల తహసీల్దార్ కార్యాలయంలో..


దంతాలపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో..


నెహ్రూసెంటర్: జెండా ఎగురవేస్తున్న నాయకులు


తొర్రూరు రూరల్: అరిపిరాల స్కూల్‌లో..


నెల్లికుదురు: జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై రమేష్ బాబు


మరిపెడ రూరల్: గిరిపురంలో..


కేసముద్రం: తహసీల్దార్ కార్యాలయంలో..


నర్సింహులపేట: తహసీల్దార్ కార్యాలయంలో..


దోర్నకల్ పీహెచ్‌సీలో..


గంగారం తహసీల్దార్ కార్యాలయంలో..


చిన్నగూడూరు: జీపీ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీడీఓ రామారావు


మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లి జెడ్పీ హైస్కూల్‌లో జెండావందనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు


మహబూబాబాద్ రూరల్: జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ముస్లిం మహిళలు, యువతులు


పెద్దవంగరలో: కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న నాయకులు

వైద్య విద్యార్థినులకు రక్షణ కల్పించాలి


నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న వైద్య విద్యార్థులు

నెహ్రూసెంటర్: వైద్య కళాశాలలో విద్యార్థినులకు రక్షణ కల్పించాలని వైద్య విద్యార్థులు డిమాండ్ చేశారు. నో సేఫ్టీ.. నో డ్యూటీ అంటూ నల్లబ్యాడ్జీలు ధరించి గురువారం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. వైద్య విద్యార్థులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విధులు నిర్వహిస్తున్న వారికి ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని, దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కలకత్తాలో వైద్య పీజీ విద్యార్థిని ఘటనపై సీబీఐతో విచారణ జరిపించి నిందితుడిని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో వైద్య విద్యార్థులు శివ, అరుణ్, తేజా, రాహుల్, దినేష్, రాంచందర్, నరేంద్ర, శ్రీవిద్య, స్వాతి, ప్రత్యూష, నిషా, ప్రీతి, స్నేహ, నవనీత్ పాల్గొన్నారు. కలకత్తాలోని మెడికల్ కళాశాలలో చదువుతున్న వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం, హత్య సంఘటనను సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి చంద్రన్న, సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. నిందితుడిని కఠినంగా శిక్షించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

'విద్యారంగానికి కెనరా బ్యాంకు ప్రోత్సాహం'


ఉపకార వేతనాలను అందజేస్తున్న బ్యాంకు మేనేజర్, తదితరులు

కురవి: విద్యారంగాన్ని ప్రోత్సహించేందుకు కెనరా బ్యాంకు ముందుంటుందని బ్యాంకు సీనియర్ మేనేజర్ భూక్య రాజేష్ అన్నారు. మండలంలోని నేరడ ఆదర్శ పాఠశాలలో కెనరా బ్యాంకు మహబూబాబాద్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం ఉపకార వేతనాలను అందజేశారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలను సాధించాలని మేనేజర్ కోరారు. పేద విద్యార్థుల చదువులను ప్రోత్సహించేందుకు కెనరా బ్యాంకు మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్లు లూనావత్ బాసు, తేజావత్ సుజాత, మౌనిక, ప్రిన్సిపాల్ ఆర్.అరుణ, ఉపాధ్యాయులు రాంనర్సయ్య, సునీల్, ఉపేందర్, ప్రసన్న, అరుణవతి, సిబ్బంది పాల్గొన్నారు.

నాయకులను విడుదల చేయాలి



గార్ల: రాస్తారోకో చేస్తున్న నాయకులు

గార్ల: సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు ఏజెన్సీ మండలాలకు మళ్లించాలని డిమాండ్ చేస్తూ ఇల్లెందులో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఎన్‌డీ పార్టీ రాష్ట్ర నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం గార్లలో పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. మండల కార్యదర్శి జడ సత్యనారాయణ మాట్లాడుతూ.. అక్రమంగా అరెస్ట్ చేసిన రాష్ట్ర నాయకుడు ఆవునూరి మధుతోపాటు మరికొందరిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశాడు. కార్యక్రమంలో నాయకులు వీరభద్రం, ఇర్రి రవి, మాన్యా, శంకర్, గణేష్, లక్ష్మి, జడ శ్రీనివాస్, కొండల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి

నెహ్రూసెంటర్: సీతారామ ప్రాజెక్టు నీటిని ఏజెన్సీ ప్రాంతాలకు కేటాయించాలని సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందించేందుకు వెళ్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మధు, సారంగపాణిలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ

డోర్నకల్: మానుకోటలో ఈనెల 18న జరిగే సదస్సును విజయవంతం చేయాలని సేవాలాల్ సేన సీరోలు మండల అధ్యక్షుడు ప్రసాద్ తెలిపారు. సీరోలు మండలం మన్నెగూడెంలో గురువారం సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహకాల పంపిణీ

పెద్దవంగర: మండలంలోని బొమ్మకల్లు గ్రామానికి చెందిన దాత ఎర్రాని రామ్మూర్తి తన తాత అమ్మమ్మలైన ఎర్రాని లక్ష్మీనర్సమ్మ–సోమయ్యల జ్ఞాపకార్థం స్థానిక పాఠశాలల్లో పదిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సహకాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం లీలా శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే పోచారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాత బానోతు సునీత సీతారాం నాయక్ విద్యా సామగ్రి, వాటర్ బాటిల్స్ అందజేశారు.

మేచరాజుపల్లిలో..

నెల్లికుదురు: మండలంలోని మేచరాజుపల్లి జెడ్పీఎస్ఎస్‌లో 10 తరగతి టాపర్స్‌కు గురువారం ఎర్రబెల్లి దిలీప్‌రావు నగదు పోత్సాహం అందించారు. అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రతిభ చూపిన పదో తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థులు సోమయ్య, మోహనాచారి, డీవీఏ స్వామి, శేశావతారం నగదు పోత్సాహకం అందజేశారు.

పేద విద్యార్థులకు చేయూత


తొర్రూరు రూరల్: విద్యార్థినికి టై, బెల్టులు అందజేస్తున్న హెచ్ఎం, తదితరులు

తొర్రూరు రూరల్: మండలంలోని కంఠాయపాలెం గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలోని నిరుపేద విద్యార్థులందరికీ దాతల సహకారంతో యూనిఫాం, టై, బెల్ట్ వంటి వస్తువులతోపాటు ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు ప్రోత్సహకాలు గురువారం అందించి చేయూతనిచ్చారు. ఈసందర్భంగా హెచ్ఎం తండా ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ.. దాతలు కొండం జనార్దన్ రూ.10వేలు, శిరంశెట్టి రాజేందర్ రూ.20వేలు, రాగిరి శ్రీనివాసచారి రూ.10వేలు, కెనరా బ్యాంక్ మేనేజర్ అశోక్ రూ.24వేల చొప్పున అందించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మానస, ఉపాధ్యాయులు జనార్దన్, సుధాకర్, రెహమాన్, అశోక్, స్వామి పాల్గొన్నారు.

టెన్త్ టాపర్లకు నగదు అందజేత

గార్ల: గార్లలోని నిర్మలా హైస్కూల్లో 10వ తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన కాలా తమన్నాజైన్‌కు గురువారం యాజమాన్యం అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు చేతుల మీదుగా రూ.8వేల నగదు అందజేశారు. ద్వితీయ స్థానం దక్కించుకున్న బి.వినీలకు రూ.4వేలు అందజేశారు. కార్యక్రమం సీజే వర్కీ, ప్రిన్సిపాల్ సిస్టర్ జీన్సీ, కరస్పాండెంట్ సిస్టర్ మెర్సీ, వైస్ ప్రిన్సిపాల్ జెర్లిన్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యుత్ షాక్‌తో యువరైతుకు తీవ్రగాయాలు

కురవి: విద్యుదాఘాతంతో ఓ యువరైతుకు తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రం శివారు తులిస్యాతండా గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. తులిస్యాతండాకు చెందిన బాదావత్ చంటి అనే యువ రైతు తండాలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్లాస్టిక్ పైపును తీసేందుకు వెళ్లాడు. పైపు తీసే క్రమంలో ఎర్త్ వైర్ చేతికి తగలడంతో షాక్ తగిలింది. పక్కన ఉన్న మరో వ్యక్తి కర్రతో చేతిపై కొట్టడంతో ఎర్త్‌వైర్ నుంచి చేయి విడిపోయింది. తీవ్రగాయాలైన చంటిని కురవిలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

అదుపుతప్పి కారు బోల్తా..

కేసముద్రం: అదుపుతప్పి కారు బోల్తాకొట్టిన సంఘటన మండల కేంద్రంలోని పొట్టిశ్రీరాములు సెంటర్ సమీపంలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సింహులపేటకు చెందిన విద్యుత్ లైన్‌మెన్ బోగి క్రాంతికుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఉదయం కారులో గొల్లచర్లకు వెళ్తుండగా, కేసముద్రంస్టేషన్ పొట్టిశ్రీరాములు సెంటర్‌కు సమీపంలో ఒక్కసారిగా కారు అదుపుతప్పి రోడ్డు పక్కకు బోల్తా కొట్టింది. దీంతో చిన్నకుమారుడికి తీవ్ర గాయాలు కాగా, క్రాంతికుమార్, అతడి భార్య, పెద్దకుమారుడికి స్వల్పగాయాలైనట్లు పోలీసులు తెలిపారు. చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి

మరిపెడ: అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతిచెందిన సంఘటన మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో చోటుచేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. మండలంలోని బుర్హాన్‌పురం గ్రామానికి చెందిన కొన్నె బుచ్చమ్మ(90) కుమారుడు ఇటీవలే మరిపెడలో మృతి చెందడంతో కోడలు విప్లవ వద్ద ఉంటుంది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. కాగా మృతురాలి బంధువులు కోడలు ఉరిపెట్టి చంపిందని ఆరోపించారు. దీంతో శవపంచనామా జరిపి అనుమానాస్పద కేసుగా నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. మృతురాలికి ముగ్గురు కుమార్తెలున్నారు.

ఒకే ఈతలో రెండు దూడల జననం.. కొద్ది గంటల్లోనే మృతి

తొర్రూరు రూరల్: ఒకే ఈతలో ఓ పాడిగెదెకు రెండు దూడలకు జన్మనించిన సంఘటన మండలంలోని వెంకటాపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. సహజంగా ప్రతీ పాడిగెదె ఒకే ఈతలో ఒక దూడకు మాత్రమే జన్మనిస్తుంది. ఈక్రమంలో చెర్లపాలెం గ్రామానికి చెందిన శీలం రామన్న అనే రైతుకు చెందిన పాడిగెదె ఒకే ఈతలో రెండు దూడలకు జన్మనిచ్చింది. పుట్టిన కొద్ది గంటల్లోనే రెండు దూడలు మృతి చెందాయి.

మద్యం మత్తులో ఉరివేసుకొని ఆత్మహత్య

తొర్రూరు రూరల్: మద్యం మత్తులో ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని చెర్లపాలెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై ఉపేందర్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కర్ర అశోక్‌రెడ్డి(58) భార్య గతంలోనే మరణించింది. ఉన్న ఇద్దరు పిల్లల్లో కుమార్తెకు పెళ్లి చేయగా, కుమారుడితో కలిసి ఉంటున్నాడు. తనకు ఉన్న వ్యవసాయ పనులను నామమాత్రంగా చేసుకుంటూ, ప్రతిరోజు మద్యం సేవిస్తూ కుటుంబ పోషణను సాగిస్తున్నాడు. కుమారుడు సందీప్ మద్యం తాగొద్దని అనేకసార్లు చెప్పినప్పటికీ వినిపించకుండా తరుచూ మద్యం తాగుతూ ఉండేవాడు. ఈక్రమంలో రోజువారీగా మద్యం తాగిన అశోక్‌రెడ్డి తన వ్యవసాయ బావి సమీపంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుమారుడు సందీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్న ఎస్సై ఉపేందర పేర్కొన్నారు.